నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
తెలంగాణ జిల్లాలు
ఆదివారం 25, ఫిబ్రవరి 2024 పేజీలు: 04




# ఇలాంటి శ్రీమంతుడు గ్రామానికి ఒక్కడు చాలు

- కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ప్రథమ బ్రహ్మోత్సవాలు
- వేద పండితుల నడుమ స్వామి వారికి ప్రత్యేక పూజలు
- మాచారంలో మూడు రోజుల పాటు ఉత్సవ సందడి
- బతుకమ్మ, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న కళాకారుల బృందం
- గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానోత్సవం
- యువత మంచి సన్మార్గంలో నడవాలి..
- అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి బ్రదర్స్

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి పోకస్న్యూస్) –చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 24:

గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరచడంతో పాటు యువత మంచి మార్గంలో వెళ్లే విధంగా ఆ గ్రామానికి బడి, గుడి, రోడ్లు వేసి శభాష్ అనిపించుకున్న ఆల్ ఇండి యా కాంట్రా క్టర్ (అనుష ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్) జలంధర్ రెడ్డి బ్రదర్స్‌ను నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు హర్షం వ్యక్తపరుస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం మాచారం గ్రామలో జలంధర్ రెడ్డి జన్మించడం జరిగింది. బడా కాంట్రాక్టర్ పేరుతో పాటు సేవ దృక్పథంతో ముందుకు వచ్చి నా గ్రామం అభివృద్ధి పరచాలనే దృఢ సంకల్పం తో ఇప్పటికే కోట్ల రూపా యలు వెచ్చించి బడి, గుడి, రోడ్లు తన సొంత ఖర్చులతో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారు. మాచారం గ్రామ అభివృద్ధిని చూసి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఆనాడు శ్రీమంతుడు సినిమాలో మాత్రమే చూసామని, నేడు స్వయంగా గ్రామ అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తున్న జలంధర్ రెడ్డి బ్రదర్స్‌ను చూసి శ్రీమంతుడు అంటే ఇలా ఉండాలి అని ఆయా మండలాల, నియోజకవర్గ ప్రజలు హర్షధ్వానాలతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి అమ్రాబాద్ మండలంలో ఏ గ్రామం లో ప్రజల మాట విన్న జలంధర్ రెడ్డి బ్రదర్స్ మిగతా 2లో..



# ఆసుపత్రిపై ఎమ్మెల్యే నజర్..

- నేటి ఫోకస్‌న్యూస్ కథనంపై ఆరా?
- అవినీతి, అక్రమాలపై పలువురి కార్మికుల ఫిర్యాదు

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

వనపర్తి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్మికుల నియామకంపై అయోమయం కల్పిస్తూ అవినీతి చోటు చేసు కుందన్న అంశాలపై కళ్ళకు కట్టినట్లుగా నేటి ఫోకస్ న్యూస్ కథనం ప్రచురితం కావడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి కార్మికుల పక్షం ఉంటూ అక్రమార్కుల మిగతా 2లో..



## కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి

# దక్కిన గౌరవం!

- ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్‌గా నియమించిన ప్రభుత్వం..
- వనపర్తి చరిత్రలో ఒకే పార్టీ నేతలకు రెండు పదవులు రావడం ఇదే తొలిసారి

వనపర్తి ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి:

కాంగ్రెస్ సీనియర్ నేత ఏఐసీసీ కార్యదర్శి మాజీ మంత్రి చిన్నన్న కు ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ గౌరవం దక్కింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడిగా ఆయన నియామకాన్ని అధిష్టానం సూచన మేరకు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించడంతో రాష్ట్ర ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. క్యాబినెట్ హెూదా కల్పిస్తూ ఆయనకు మిగతా 2లో..



నేటి ఫోకస్ న్యూస్
ఆదివారం 25, ఫిబ్రవరి 2024

# ఇలాంటి శ్రీమంతుడు గ్రామానికి ఒక్కడు చాలు





(మొదటి పేజీ తరువాయి..)

మాటనే వినిపిస్తుంది. జలంధర్ రెడ్డి తన చిన్నతనంలో గ్రామాన్ని వదిలి కాంట్రాక్టర్‌గా అంచలంచెలుగా ఎదిగి నేడు ఆల్ ఇండియా స్థాయిలో ఎక్కడ చూసినా అనూష ప్రైవేట్ లిమిటెడ్ అనే నామకరణం పేరుమీద దేశంలోనే గొప్ప పేరు ప్రఖ్యాతలుగా తెచ్చుకున్నరు. అంతటితో ఆగకుండా తన మాతృమూర్తి సంతోషం మేరకు సొంత ఊరులో ఏదో ఒకటి చేసి నలుగురికి మంచి అనిపించుకునేలా నేడు మాచారం గ్రామంలో ఆధ్యాత్మికత, మంచి క్రమశిక్షణ, చెడు వ్యసనాలకు యువత దూరం కాకుండా మంచి మార్గంలో తీసుకపోవడానికి ముందుకు వస్తున్నానని జవేందర్ రెడ్డి బ్రదర్స్ మాటల్లో నేటి ఫోకస్ న్యూస్ తో శనివారం మాట్లాడారు.

**శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి కన్నుల పండుగగా వారోత్సవాలు..**

మాచారంలో శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి ప్రథమ వారోత్సవాలు కన్నుల పండుగగా కొనసాగుతున్నాయి. ఈ ఉత్సవాలకు ఉమ్మడి అమ్రాబాద్ మండలం నలుమూలల నుండి ప్రజలు భక్తులు తండోపతం డాలుగా తరలివచ్చి ఉత్సవాల్లో పాలుపంచుకుంటు న్నారు. గత మూడు రోజుల నుండి స్వామి వారి వార్షికోత్సవాల సందర్భంగా భక్తి కీర్తనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలు, యక్షగానం, కళాకారుల ప్రదర్శన, కళాకారుల ప్రదర్శన తదితర కార్యక్రమాలు కొనసాగాయి. తధానంతరం ఈ పోటీల్లో పాల్గొన్న కళాకారులు, మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను జలంధర్ రెడ్డి బ్రదర్స్ సమక్షంలో పోటీల్లో పాల్గొన్న కళాకారులకు అందజేయడం జరిగింది.

**వేద పండితుల మంత్రోత్సవాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు..**

గత మూడు రోజుల నుండి మాచారంలో కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు వేద పండితుల మంత్రోత్సవాల నడుమ స్వామివారికి ప్రత్యేక పూజలు, హెూమము, యజ్ఞంలను నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాల సందర్భంగా గ్రామంలో ప్రశాంతమైన వాతావరణం నెలకొంది. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో స్వామి వారి సేవలో మునిగితేలారు. చెడు మార్గంలో వెళ్లకుండా భక్తి మార్గంలో గ్రామస్తులు ముందుకొచ్చారు. అనూష ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జలంధర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉన్న ఊరు కన్నతల్లి అన్నారు. నా గ్రామం, నా ప్రజలు అందరూ బాగుండాలనే ఉద్దేశంతో ముందుకు వెళుతున్నానీ తెలిపారు. నేను అభివృద్ధి కోసం ఎంతైనా పెట్టడానికి సిద్ధం కానీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్వీర్యం చేయకుండా రానున్న రోజుల్లో పదిమందికి ఉపయోగపడే విధంగా గ్రామస్తులు కూడా బాధ్యత యుతంగా చూసుకోవాలన్నారు. యువత కొంతవరకు చెడు మార్గంలో వెళ్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ తన స్వయంకృషితో బ్రతికే విధంగా చూసేం దుకు ప్రయత్నిస్తానన్నారు. అభివృద్ధి చేయడం ఒకటే కాదు అందుకు గ్రామస్తుల బాధ్యత కూడా ఎంతో ఉందన్నారు.

**వచ్చిన భక్తులకు మూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాలు..**

స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఉచితంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. మాచారం గ్రామంలో భక్తిశ్రద్ధలతో గ్రామస్తులు మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో ఉండిపోయారు. గ్రామస్తులు, మహిళలు, యువకులు, పెద్దలు, చిన్న పెద్ద తేడా అని లేకుండా ప్రతి ఒక్కరు ఈ ఉత్సవాల్లో పాల్గొన్నారు.

**శనివారం శ్రీశ్రీశ్రీ సీతారామాంజనేయ స్వామి వారి కల్యాణోత్సవం..**

అనూష ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత జితేందర్ రెడ్డి బ్రదర్స్ సహా కుటుంబ సమేతంగా స్వామివారు వేద పండితుల నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించారు. హెూమం, యజ్ఞం, తదితర కార్యక్రమాలో పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. అనంతరం స్వామివారి పల్లకి సేవ బ్యాండ్, భజంత్రీలు, తప్పెట్లు నడుమ





ఊరేగింపుగా తీసుకువెళ్లారు. పల్లకి సేవ జలంధర్ రెడ్డి సహా కుటుంబ సామెతగా ప్రతి ఒక్కరు పల్లకి సేవను మోస్తూ, స్వామి వారిని ఊరేగింపుగా తీసుకువెళ్లారు. చివరి రోజు స్వామివారు ఉత్సవాలు కావడంతో వందలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు పాల్గొన్న వారికి ప్రథమ, ద్వితీయ, ద్వితీయ బహుమతులను అందజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి ప్రోత్సాహక బహుమతులను జలంధర్ రెడ్డి బ్రదర్స్ సమక్షంలో ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఆయా గ్రామాల, మండలాల ప్రజలు పాల్గొన్నారు.

# ఆసుపత్రిపై ఎమ్మెల్యే నజర్..

(మొదటి పేజీ తరువాయి..)

భరతం పట్టేందుకు దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు నేటి ఫోకస్ న్యూస్ లేవనెత్తిన పలు అంశాలనే ఎమ్మెల్యే ప్రామాణికంగా తీసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. 148మంది కార్మికులు ఎప్పటి నుంచి ఉన్నారు.. ఎక్కడెక్కడ విధులు నిర్వర్తించా రు.. ఎప్పటి నుంచి వేతనాలు పడుతున్నాయని నేరుగా కార్మికులతో వారి ఖాతాలను పరిశీలించడం ద్వారా అక్రమార్కులు ఉంటే బయటపడతారని ఎమ్మెల్యే భావిస్తున్నారు. ఇందులో భాగంగానే మూడు షిఫ్టుల్లో పనిచేసే కార్మికులందరినీ ఒకే చోట సమావేశ పరిస్తెనే అసలు కథ వెలుగులోకి వస్తుందని అవినీతి ఎంత జరిగింది తెలుస్తుందని ఎమ్మెల్యే మెగా రెడ్డి అంచనా వేస్తున్నారు.

# కాంగ్రెస్ సీనియర్ నేత చిన్నారెడ్డికి దక్కిన గౌరవం!

(మొదటి పేజీ తరువాయి..)

ప్లానింగ్ బోర్డు కట్టబెట్టడంతో రాష్ట్ర మంత్రిమండలి తీసుకునే నిర్ణయాల్లోనూ ఆయన భాగస్వామి కానున్నారు. వనపర్తి నియోజకవర్గం నుంచి 8సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి నాలుగుసార్లు శాసనసభకు ఎన్నికయ్యారు. వైయస్సార్ హయాంలో 16 నెలలపాటు రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తెలంగాణ మలిదశ తొలి ఉద్యమ కారుడిగా చిన్నారెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు ఉంది. మూడు నెలల కిందట జరిగిన సాధారణ ఎన్నికల్లో అనూహ్య రాజకీయ పరిణామాల నేపథ్యంలో తొలి జాబితాలో వనపర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఖరారైన చిన్నారెడ్డి పేరును రెండో జాబితాలో మార్చేశారు. దీంతో చిన్నారెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే రాష్ట్రంలో సముచిత స్థానం దక్కుతుందని అధిష్టానం హామీ ఇచ్చినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగానే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యుడిగా అవకాశాలు దక్కుతాయని అంచనాలు వేసినప్పటికీ ఆ దిశగా అడుగులు పడలేదు. ఎట్టకేలకు ప్రభుత్వం ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు హెూదాతో సముచితంగా గౌరవించినట్లయింది. ఒకే పార్టీకి చెందిన ఇద్దరు నాయకులు వేర్వేరు పదవుల్లో ఉండడం వనపర్తిలో ఇదే తొలిసారి కావడం విశేషం. ఎమ్మెల్యేగా మేఘారెడ్డి, క్యాబినెట్ హెూదాలో చిన్నారెడ్డిలు ఉండడం వనపర్తి రాజకీయాల్లో ఆసక్తి రేపనుంది. కాగా చిన్నారెడ్డి వనపర్తి జిల్లాలోని గోపాల్పేట మండలం జయన్న తిరుమలాపురం గ్రామంలో రైతు కుటుంబంలో జన్మించారు. 1980 వ, దశకంలో రాజకీయ రంగ ప్రవేశం చేసి రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీకి సన్నిహితుడిగా, ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఆప్తుడిగా పేరొందిన చిన్నన్న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పీసీసీ ఉపాధ్యక్షుడిగా ఏఐసీసీ కార్యదర్శిగా 2018లో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ వస్తున్నారు.

# మద్యం మత్తులో కానిస్టేబుల్‌పై యువకుల దాడి







**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 24**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాత్రి తన సొంత పనిపై కానిస్టేబుల్ చిన్న వెళ్లి వస్తుండగా దారిలో మెడికల్ కాలేజీ సమీపంలో ఒక బైక్ స్పీడ్ గా వెళ్లి అటుగా వెళుతున్న ముసలాడిని ఢీకొట్టింది. దీంతో ఆ ముసలావిడకు తీవ్ర గాయాలయ్యాయి,అది చూసిన చిన్న వెంటనే ఆక్సిడెంట్ చేసిన వాళ్లని పట్టుకొని బాధితురాలిని ఆసుపత్రిలో చేర్పించి వెళ్లవలసిందిగా కోరాడు. మద్యం మత్తులో ఉన్న ఆ యువకులు తమ





స్నేహితులతో కలిసి కానిస్టేబుల్ చిన్న పై దాడి చేశారు. తను సహాయం చేయడానికి వెళితే తనపైనే దాడి జరిగిందని విధుల్లో లేకున్నా సాటి మనిషిగా నేను సహాయం చేయడానికి వెళ్ళానని, అది కూడా గమనించకుండా తాగిన మత్తులో నాపై దాడి చేశారని కానిస్టేబుల్ చిన్న అన్నారు.

# సామాజిక సమత మూర్తి గురు రవిదాస్ జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం

**మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలందరూ పాల్గొనాలి ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ పిలుపు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** నేడు హైదరాబాదు నగరంలోని సోమాజిగూడ లో జరిగే జగద్గురు సంత్ శిరోమణి గురు రవిదాస్ 647వ జయంతి ఉత్సవాలను, మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నామని, మాదిగ, మాదిగ ఉపకులాల ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ... క్రీస్తు శతాబ్దం 1377 లో కాశి సమీపంలోని సిర్ గోవర్ధనపురంలో, చర్మకారుల కుటుంబంలో గురు రవిదాస్ జన్మించారని తెలిపారు. 14వ శతాబ్దంలోనే అంటరానితనం, కుల నిర్మూలన కోసం, లక్షలాది మంది శూద్ర కులాల చెందిన ప్రజల పక్షాన ఒక గొప్ప ఉద్యమాన్ని నడిపిన మాదిగల ఆది గురువు అని ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. నేడు ఆదివారం నాడు జరిగే గురు రవిదాస్ జయంతి వేడుకలకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్పులు కవ్వంపల్లి సత్యనారాయణ, బిర్లా ఐలయ్య, ఎఐసిసి నేషనల్ సెక్రెటరీ సంపత్ కుమార్, ప్రొఫెసర్ కోదండరామ్, బిఎస్పి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ డిజిపి కృష్ణ ప్రసాద్, భరత్ భూషణ్ , మోత్కులపల్లి నరసింహ, వివిధ పార్టీలకు చెందిన ముఖ్య నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. మాదిగ, మాదిగ ఉపకులాల ఉద్యమ నేతలు, నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని, సంతు గురు రవిదాస్ ఆశీస్సులు పొందాలని వారు తెలిపారు.



# ఘనంగా సంతు గురు రవిదాస్ మహారాజు 647వ జయంతి వేడుకలు

**14వ శతాబ్దంలోనే కుల నిర్మూలనపై పోరాటం చేసిన వ్యక్తి గురు రవిదాస్**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:**
14వ శతాబ్దంలో జన్మించిన సంత్ గురు రవిదాస్ అంటరానితనం నిర్మూలన కోసం, అనేక ఉద్యమాలను నడిపారని, సంత్ సత్పాల్ సింగ్ మహారాజ్ అన్నారు.
శనివారం నాడు అప్పిగూడలోని జగద్గురు సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజు 647వ జయంతి కార్యక్రమాన్ని, సంత్ గురు రవిదాస్ ప్రచార కమిటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ప్రమోద్ మహారాజు, శివరాజ్ మాదిగ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యొక్క జయంతి ఉత్సవా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంత్ సత్పాల్ సింగ్ మహారాజ్ హాజరయ్యారు. చండీగఢ్, హర్యానా, నుండి మరియు మాజీ మంత్రివర్యులు పుష్పలీల, అఖిల భారత కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ హెచ్.ఆర్ మోహన్, బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, అలెగ్జాండర్, శ్రీనివాస్, ఇంకా ఇతరులు చాలామంది విచ్చేసి ఇట్టి



కార్యక్రమాన్ని జయప్రదం చేసి జగద్గురు సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజు గారి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగిందాని ప్రమోద్ మహారాజు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వివిధ సంఘాల ముఖ్యులు పాల్గొన్నారు.

# నేడు అచ్చంపేటకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక





**స్థల పరిశీలన చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్ ఫిబ్రవరి 24:** తెలంగాణ రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు నేడు అచ్చంపేటకు రానున్నారని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. ఆదివారం అచ్చంపేట పట్టణానికి కేటీఆర్ వస్తున్న సందర్భంగా పార్టీ నాయకులు స్థల పరిశీలన చేస్తున్నారు. అచ్చంపేటలోలి నిర్వహించే నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ కేటీఆర్ వస్తున్నారని విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గోల బాలరాజు శనివారం తెలిపారు. సందర్భంగా నేడు పట్టణంలోని బి కే ప్యాలెస్ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాట్లను స్థానిక కౌన్సిలర్లు, పార్టీ నాయకు లతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం నుండి బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున తరలిరావాలని గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు.





# ఇందిరా డైరీ ఏర్పాటుపై మహిళా సంఘాలతో సమావేశం

**-డ్వాక్రా గ్రూప్ లో ఉన్న ప్రతి మహిళ కూడా ఇందిరా డైరీలో సభ్యురాలుగా చేరాలి - బోనకల్ ఏపిఎం పద్మావతి**

**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 24:**
బోనకల్ మండల పరిధిలో ఉన్న ముష్టికుంట్ల రైతు వేదికలో మహిళా సంఘాలతో అధికారులు శనివారం నాడు సమావేశం నిర్వహించారు. బోనకల్ మండల కేంద్రంలో డిప్యూటీ సీఎం సహకారంతో నూతనంగా నిర్మించనున్న ఇందిరా డైరీ ఏర్పాటుపై గ్రామంలోని మహిళా సంఘాలతో సమావేశంలో బోనకల్ ఏపీఎం పద్మాలత మాట్లాడుతూ డ్వాక్రా గ్రూప్ లో ఉన్న ప్రతి మహిళ కూడా ఇందిరా డైరీలో సభ్యురాలుగా చేరాలని కోరారు.ఇందిరా డైరీలో సభ్యురాలుగా చేరడం వల్ల డైరీలో వచ్చే లాభాలతో ఆర్థికంగా మహిళల కుటుంబాలకు సహాయంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిసి శోభ, విఏవోలు కృష్ణవేణి,అనంత రామాచార్యులు, ఫర్జానా బేగం,



గీత, వివో అధ్యక్ష, కార్యదర్శులు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# హైదరాబాద్, రామంతపూర్ పబ్లిక్ స్కూల్లో ఎస్సీ విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్**

**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 24 :**



హైదరాబాద్ మరియు బేగంపేట్ పబ్లిక్ స్కూల్లో ఒకటవ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థిని, విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లాకు రామంతపూర్, బేగంపేట్ పాఠశాలల నుండి ఒక్కొక్క సీటు కేటాయించడం జరిగిందన్నారు. గ్రామీణ షెడ్యూల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం ఒక లక్ష యాభై వేలకు మించకుండా ఉండాలని, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం రెండు లక్షలకు మించకుండా ఉండాలన్నారు. కుల ధ్రువీకరణ పత్రం విద్యార్థి పేరు మీదనే ఉండాలని విద్యార్థిని విద్యార్థులు జూన్ 1-2017 నుంచి మే 31-2018 మధ్య జన్మించిన వారే దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. మీసేవ కేంద్రాల్లో ఎస్సీ అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ మార్చి 12వ తేదీ సాయంత్రం 5:00 లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని ప్రజావాణిక సమావేశ మందిరంలో లక్కీ డిప్ మార్చి 15న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో లక్కీ డ్రిప్ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయబడును అని ఆయన తెలిపారు. అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రామ్ లాల్ ఒక ప్రకటనలో కోరారు.

# తూటికుంట్ల గ్రామ పంచాయితీ కార్యదర్శికి ఘన సన్మానం



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్లు ఫిబ్రవరి 24:** బోనకల్ మండలం తూటికుంట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శి తాళ్లూరి గోపి కి అగ్నిమాపక దళంలో పోలీసుగా పదోన్నతి వచ్చి వెళుతున్న సందర్భంగా ప్రజా ప్రతినిధులు,వివిధ పార్టీల రాజకీయ నాయకులు,గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపీపీ కంకణాల సౌభాగ్యం అధ్యక్షతన సన్మాన సభను ఏర్పాటు చేశారు.నాయకులు మాట్లాడుతూ తాళ్లూరు గోపి పార్టీలకతీతంగా అందరికీ సమన్యాయం చేశాడని,వివాద రహితుడని ప్రజలు గ్రామపంచాయతీకి ఏ సమస్యపై వచ్చిన వెంటనే స్పందించి వారికి పని చేసి పెట్టేవాడని అందరి మన్నలను పొందిన వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు నోముల వెంకట నరసమ్మ, పాపినేని రామనర్సయ్య, మాజీ ఎంపీపీ తుల్లూరి రమేష్, రైతు సంఘం నాయకులు సాదినేని వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు పాపినేని రమేష్, పాపినేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుళ్లూరి లక్ష్మీ నరసయ్య, టిఆర్ఎస్ నాయకులు కంచర్ల అచ్చయ్య, టిడిపి నాయకులు తుళ్లూరు కొండలరావు మరియు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొని తాళ్లూరు గోపిని అభినందించారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ పదో తరగతి ప్రశ్న పత్రాల ఆవిష్కరణ

**ముఖ్యఅతిథిగా - ఎం జె పి టి ప్రిన్సిపల్ లివింగ్**



**(నేటి ఫోకస్ న్యూస్) ప్రతినిధి మాగి ముఖేష్,బోనకల్ ఫిబ్రవరి 24:** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరుగుతున్న టాలెంట్ టెస్ట్ పదవ తరగతి ప్రశ్నా పత్రాలను ఆవిష్కరిస్తున్న అతిథి ఎం జె పి టి ప్రిన్సిపల్ లివింగ్ ప్రధాన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు ప్రతి సంవత్సరం పదో తరగతి విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి టాలెంట్ టెస్ట్ ను ఈ సంవత్సరం కూడా రావినూతల జడ్పీహెచ్ స్కూల్లో ప్రారంభించడం జరిగింది.ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కోట ప్రేమ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఈ దేశంలో విద్యా విధానంలో మార్పు కోసం అధ్యయనం పోరాట నినాదంతో చదువుతూ పోరాడు చదువు పోరాడు విద్యా విధానం మార్పు కొరకు పని చేస్తున్నటువంటి విద్యార్థి సంఘం గా ఎస్ఎఫ్ఐ గుర్తింపు పొందిందని దీనికి కారణం విద్యార్థుల పోరాట స్ఫూర్తిని వివరించారు.ఈ క్రమంలో పదో తరగతి విద్యార్థుల టాలెంట్ టెస్ట్ ను నిర్వహించడం వలన విద్యార్థులకు ధైర్యాన్ని పబ్లిక్ ఎగ్జామ్స్ కంటే ముందు వారిలోనే సృజనాత్మకతను నైపుణ్యాన్ని ఇంతవరకు ఏం నేర్చుకున్నారని అంచనా వేసుకోవడం కొరకు ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు విద్యార్థులకు తోడ్పడతాయని దీనిని జయప్రదం చేసినందుకు విద్యా సంస్థలకు ప్రభుత్వ ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలియ చేశారు.డివైఎఫ్ఐ మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు గుగులోతు నరేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు పుప్పాల నాగరాజ్ డివైఎఫ్ఐ నాయకులు ధరావత్ హరి గుగులోతు దుర్గాప్రసాద్ గుగులోతు గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన శ్రీ గణేష్

**దేవాలయాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయి: శ్రీ గణేష్.**



**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** దేవాలయాలు మానసిక ప్రశాంతతను ఇస్తాయని, పౌర్ణమి సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ ఆలయంలో, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం నాడు తాడ్ బంద్ తవాయిపూరాలోని శ్రీ భవానీ లింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం, భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని శ్రీ గణేష్ ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదాలను పంపించేశారు. తదనంతరం బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలోని శ్రీ వెంకటేశ్వర స్వామి 22వ బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవని పురస్కరించుకొని ప్రత్యేక హోమం, అభిషేకాలు చేపట్టారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ నారాయణ, నరేష్ లీడర్ బాబు, ఆలయ ప్రధాన అర్చకులు పవన్, దీపక్ స్వాములు శ్రీ గణేష్ కు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ.... శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరికీ ఉండాలని, ఆయన ప్రత్యేక పూజలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, టింక్, సంజయ్, మధు, ప్రవీణ్, చిన్న, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం



కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న జంపన్న పవన్ దంపతులు





**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్:** బోయిన్ పల్లి న్యూ సిటీ కాలనీలో ప్రఖ్యాతి గాంచిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కన్నుల పండుగ జరిగింది. అలయ ఛైర్మెన్ జంపన్న ప్రతాప్, ప్రసిడెంట్ నారాయణ ల అద్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభమైనవి. ఆలయా ప్రాంగణం తోపాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతోపాటు రంగు రంగు విద్యుత్ దీపలతో అందంగా అలంకరించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా దేవతామూర్తులు యాగశాల ప్రవేశం, అగ్నిప్రతిష్ఠ, పూర్ణాహుతి, ధ్వజారోహణ, సూర్యప్రభ వాహనసేవ, రాత్రి భేరిపూజ, నిత్య పూర్ణాహుతి, బలిహరణ, శ్రీవారి శేష వాహన సేవ, వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవన్ని అంగరంగ వైభవంగా నిరవహించారు. శనివారం నాడు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిజెపి పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ పాల్గొని, ప్రత్యక హోమాలు, అభిషేకాలు మహా హారతులతో స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రెసిడెంట్, అర్చకులు శ్రీ గణేష్ కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ స్వామి, అర్చకులు దీపక్ స్వామి, శ్రీధర్ స్వాములు అలంకరించిన ముత్యాల వస్త్రాల అలంకరణతో స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారిని దర్శించుకున్న భక్తులు భక్తి పర్యవర్షంలో మునిగిపోయారు. సాయంత్రం మంగళవాయిద్యాలు, వేద పండితుల వేదమంత్రాల సాక్షిగా శ్రీదేవీ, భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామి, కళ్యణ మోహోత్సవం కమనీయంగా సాగింది. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివాహ వేడుకను తిలకించి పరవశించిపోయారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కంటోన్మెట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన్న ప్రతాప్ తనయుడు జంపన పవన్ దంపతులు, ఆలయ కమిటీ ప్రెసిడెంట్ నారాయణ, సెక్రటరీ లక్ష్మణ్ కుటుంబ సభ్యులు స్వామి వారికి పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిరవహించారు. ఈ సందర్భాంగ ఆలయ కమిటీ ప్రెసిడెంట్ నారాయణ మాట్లాడుతూ... ఈ బ్రహ్మోత్సవాలు 26 వరకు కొనసాగుతాయని సోమవారం సాయంత్ర బోయిన్ పల్లి పుర విధులలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథయాత్రను అంగరంగ వైభవంగా నిర్వహించారు. రథయాత్రలో భక్తులు పెద సంఖ్యలో పాల్గొని హిందూవులను ఐక్యం చేస్తూ, సనాతన ధర్మాన్ని కాపాడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్డు మాజీ సభ్యురాలు జంపన్న విద్యావతి, ఆలయ కమిటీ సభ్యులు, రాంమోహన్, సాంబశివరావు, నరేష్ లీడర్ బాబు, నర్సింగ రావు, పెంట రెడ్డి, యాదయ్య, ఆత్మనంద్ రెడ్డి, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**తొర్రూర్,(నేటి ఫోకస్ న్యూస్)ఫిబ్రవరి 24:** పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిని కోరుతూ శనివారం రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇంచార్జి ఝాన్సీ రెడ్డి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..పాలకుర్తి నియోజకవర్గంలోని చెన్నూరు రిజర్వాయర్ భూములు కోల్పోయిన బాధితులకు, అదేవిధంగా పాలకుర్తి రిజర్వాయర్ భూములు కోల్పోయిన బొమ్మరి గ్రామ బాధిత రైతులకు వెంటనే నష్టపరిహారం అందించడంతో పాటు ఎస్సారెస్పీ కెనాల్ ద్వారా పాలకుర్తి నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాల రైతులకు సాగునీరు అందించేలా చూడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఇచ్చిన వినతిపత్రంలోని అంశాలను తెలిపారు.ఈ సందర్భంగా మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి బాధిత రైతులను ఆదుకుంటామని, త్వరగా నష్టపరిహారం అందేలా చూస్తానని పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పాటు నందిస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

# భూదాన భూములను సంరక్షించాలి

**భూదాన బోర్డును ఏర్పాటు చేయాలి ... రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్**




**నేటి ఫోకస్ న్యూస్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి జయశంకర్ ఫిబ్రవరి 24 :** భూదాన భూములు అన్యకాంతం కాకుండా సంరక్షించాలని, భూదాన బోర్డుని ఏర్పాటు చేయాలని సర్వోదయ మండలి రాష్ట్ర నాయకులు శంకర్ నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో సర్వోదయ మండలి రెండో మహాసభల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో భూదాన భూములు ఒక లక్ష 79 వేల 2 వందల ఎకరాల పైచిలుకు భూమి ఉందని, నిరుపేదలకు చెందవలసిన భూదాన భూమి రాజకీయ నాయకులు, దొరల చేతుల్లోకి వెళ్లిందనీ దయబట్టారు. 2014 సంవత్సరం గత ప్రభుత్వం భూదాన బోర్డును రద్దు చేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందని అన్నారు. సర్వోదయ మండలి ముఖ్య ఉద్దేశం భూములు లేని నిరుపేదలకు భూదాన భూములు పంచి పెట్టాలని ,లేని యెడల రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో ఉద్యమాలు చేపడతామని అన్నారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో చాలామంది పేద ప్రజలు ఉన్నారని భూదాన భూములు వారికి దక్కే విధంగా మా సంస్థ పని చేస్తుందని అన్నారు. గత కొన్ని రోజుల కిందట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్య తెలియజేసినప్పుడు సానుకూలంగా స్పందిస్తూ భరోసా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరి ప్రసాద్, అవుట వెంకటస్వామి, బండి లక్ష్మీపతి, వి దస్రు, ఏం రంగా, వి హనుమంతు, బండి శ్రీను, సురేష్, శివకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.